చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 208/R & T/Rect.1/2016

తేదీ : 24.03.2017

# పత్రికా ప్రకటన

పోలీసు విభాగంలో యస్.సి.టి. సబిన్‌స్పెక్టర్ (సివిల్) (పురుషులు & స్త్రీలు) 355 పోస్టులకు, రిజర్వు సబిన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఏఆర్) (స్త్రీలు, పురుషులు) 113 పోస్టులకు, రిజర్వు సబిన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (యస్ఏఆర్ సిపిఎల్) (పురుషులు) 9 పోస్టులకు, రిజర్వు సబిన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఏపియస్‌పి) (పురుషులు) 209 పోస్టులకు, ప్రిజన్స్ & కరక్షనల్ సర్వీసెస్ డిపార్టుమెంటులో డిప్యూటీ జైలరు (పురుషులు) 16 పోస్టులకు, అసిస్టెంట్ మాట్రన్ (స్త్రీలు) 5 పోస్టులకు రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్ Rc. No. 208/R & T/Rect.1/2016 తేదీ 17.09.2016న జారీ చేయడం జరిగింది.

2. ఫైనల్ రాతపరిక్ష 18.02.2017 & 19.02.2017 తేదీల్లో నాలుగు కేంద్రాల్లో జరిగింది. 06.03.2017వ తేదీన ఫైనల్ పరీక్ష మార్కులు జారీచేయడం జరిగింది. అభ్యర్థులకు వెరిఫికేషన్ అప్పీలు చేసుకునే అవకాశం 15.03.2017వ తేదీ వరకు కల్పించడం జరిగింది. అప్పీళ్ళన్నింటిని పరిశీలించి జవాబులు అభ్యర్థులకు పంపడం జరిగింది. అప్పీలు ఫలితాలు తెలియజేయడం జరిగింది. వెరిఫికేషన్ తర్వాత వివిధ పోస్టులకు క్వాలిఫై అయిన అభ్యర్థులు:

1. యస్.ఐ. సివిల్ (స్త్రీపురుషులు), డిప్యూటీ జైలరు, అసిస్టెంట్ మాట్రన్ : 17,366
2. ఆర్.యస్.ఐ. (స్త్రీపురుషులు), ఆర్‌యస్ఐ (ఏపియస్‌పి/ఎస్ఏఆర్ సిపిఎల్) (పురుషులు) : 13,645

3. రెండు మెరిట్ లిస్టులను వెబ్‌సైటులో 23.03.2017న అప్‌లోడ్ చేయడం జరిగింది.

4. నోటిఫై చేసిన వేకెన్సీలు, రిజర్వేషన్ రూల్స్ ప్రకారం 6 పోస్టులకు సెలెక్షన్ లిస్టు తయారు చేయడం జరిగింది. ఎన్‌సీసీ సి అభ్యర్థులు తగిన సంఖ్యలో వచ్చినందువల్ల ఎన్‌సీసీ ఏ & బి అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోలేదు. క్వాలిఫై అయిన అభ్యర్థులలో ఎం.యస్.పి. కేటగిరీ 1లో ఒక్క అభ్యర్థిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ఎం.యస్.పి. కేటగిరి 2లో అభ్యర్థులను మెరిట్ ప్రకారం పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ఎం.యస్.పి. కేటగిరి 3 పరిగణనలోకి తీసుకోలేదు.

5. యస్.ఐ.సివిల్, ఆర్.యస్.ఐ. (ఏ.ఆర్) పోస్టులకు నాలుగు జోన్లలో అంటే విశాఖపట్నం, ఏలూరు, గుంటూరు, కర్నూలుగా సబ్ డివైడ్ చేయడం జరిగింది.

| | SI(Civil) (Men & women) | | | | | RSI(Armed Reserve) (Men & women) | | | | | RSI APSP Men | RSI SAR CPL Men | Deputy Jailor | Asst. Matron |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | Total | I | II | III | IV | Total | | | | |
| Vacancies Notified | 85 | 113 | 117 | 40 | 355 | 11 | 56 | 29 | 17 | 113 | 209 | 09 | 16 | 05 |
| Vacancies Filled | 83 | 111 | 116 | 39 | 349 | 10 | 56 | 29 | 17 | 112 | 209 | 09 | 16 | 04 |
| Vacancies Unfilled | 02 | 02 | 01 | 01 | 06 | 01 | 0 | 0 | 0 | 01 | 0 | 0 | 0 | 01 |

6. నోటిఫై చేసిన 707 వేకేన్సీలలో 699 భర్తీ చేయడం జరిగింది. ఇందులో 170 మంది మహిళా అభ్యర్థులున్నారు.

7. సబ్ ఇన్‌స్పెక్టర్, డిప్యూటీ జైలరు, అసిస్టెంట్ మాట్రన్ పోస్టులకు ఫైనల్ సెలెక్షన్ పేపర్ 3 (200 మార్కులు), పేపర్ 4 (200 మార్కులు) మొత్తం 400 మార్కుల పేపర్లలో వచ్చిన మార్కులు ఆధారంగా నిర్ణయించడం జరిగింది. రిజర్వు సబిన్‌స్పెక్టరు (ఏ.ఆర్./

ఎస్ఏఆర్ సిపిఎల్/ ఏపియస్‌పి) పోస్టుకు ఈ పరీక్ష మొత్తం మార్కులు 50శాతం అంటే 200 కు తగ్గించి, ఫిజికల్ ఎఫీషియన్సీ మార్కులు వంద పెంచి మొత్తం 300 మార్కులకు వచ్చిన మార్కులు ఆధారంగా నిర్ణయించడం జరిగింది. యస్.ఐ. (సివిల్) (స్త్రీపురుషులు), ఆర్‌యస్ఐ (ఏఆర్) (స్త్రీపురుషులు) పోస్టుకు లోకల్ రిజర్వేషన్ రూలును పాటించడం జరిగింది. అభ్యర్థులు తెలియజేసిన పోస్టు ప్రాధాన్యత, యూనిట్ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని ప్రొవిజినల్ సెలెక్షన్ లిస్టు తయారు చేయడం జరిగింది. అభ్యర్థుల ప్రొవిజినల్ సెలెక్షన్ లిస్టును వెబ్‌సైటు recruitment.appolice.gov.in లో అప్‌లోడ్ చేయడం జరిగింది. పై పోస్టులకు కట్ ఆఫ్ మార్కులు వివిధ కేటగిరిలకు సంబంధించినవి కూడా అభ్యర్థుల కోసం అందుబాటులో ఉంచడం జరిగింది.

8. అభ్యర్థులు వివరాల కొరకు హెల్ప్‌లైన్ నెంబరుకు సంప్రదించవచ్చు. లేదా బోర్డుకు ఈ మెయిల్ చేయవచ్చు.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్